క్లుప్తంగా

నేడు విద్యుత్ అంతరాయం

హసన్‌పర్తి: చింతగట్టు సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంలో స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ ప్రదీప్‌కుమార్ తెలిపారు. నిరూప్‌నగర్ తండా, రైల్వేగేట్, ఉనికిచర్ల అండర్ బ్రిడ్జి ప్రాంతాల్లో ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

కేయూలోని సమస్యలు పరిష్కరించాలి

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో రెగ్యులర్ వీసీ నియామకం అయి రెండేళ్లు అయినా విద్యార్థులు, నాన్ టీచింగ్, ఉద్యోగులు, అధ్యాపకుల సమస్యలు పరిష్కరించడం లేదని, ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని కాకతీయ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ (అకుట్) ప్రధాన కార్యదర్శి డాక్టర్ మామిడాల ఇస్తారి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి ఆగస్టు 15, జనవరి 26న వేదికలపై యూనివర్సిటీ అధికారులు.. అందరి సమస్యలు పరిష్కరిస్తామని ప్రగల్భాలు పలుకుతున్నారే తప్ప పరిష్కారానికి కృషి చేయడం లేదని తెలిపారు. యూజీసీ నిబంధనల ప్రకారం అడ్జెంట్ ప్రొఫెసర్లను నియమించాల్సి ఉండగా నిబంధనలను పాటించకుండానే నియమకాలు చేశారని పేర్కొన్నారు.

మాజీ మంత్రి పురుషోత్తమరావుకు సన్మానం



పురుషోత్తమరావును సన్మానిస్తున్న మాజీ స్పీకర్ మీరాకుమారి

కాజీపేట అర్బన్: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి టి.పురుషోత్తమరావును లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమారి శుక్రవారం సన్మానించారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాల్లో పురుషోత్తమరావు కియాశీలక పాత్ర పోషించారని మీరా కుమారి గుర్తుచేశారు. ఈ కార్యక్రమలో మాజీ మంత్రులు చిన్నారెడ్డి, పొన్నం ప్రభాకర్, హన్మంతరావు, నాయకులు రంగారావు, డాక్టర్ కొట్టె భాస్కర్, చంద్రమౌళి, ఉదయభానురావు తదితరులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ కార్యాలయం ఏర్పాటు చేయాలి



ఖిలా వరంగల్: వరంగల్ జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయం హనుమకొండలో ఉందని, ప్రజల సౌకర్యార్థం జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని వరంగల్ తూర్పులో ఏర్పాటు చేయాలని వరంగల్ సామాజిక న్యాయవేదిక ప్రధాన కార్యదర్శి అచ్చ వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈమేరకు వరంగల్ 39వ డివిజన్ విద్యానగర్ కాలనీలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వరంగల్‌లో హనుమకొండ ఆర్టీఏ కార్యాలయం ఉంటే అక్కడి నాయకులు పట్టుబడి తరలించుకపోయారని గుర్తుచేశారు. ఈక్రమంలో ఐనవోలు మండల పరిధి గ్రామాల ప్రజల వాహన రిజిస్ట్రేషన్ కోసం వరంగల్ నగరం మీదుగా హనుమకొండ చింతగట్టుకు క్యాంప్‌కు వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అజీమ్ ప్రేమ్‌జీ యూనివర్సిటీకి గురుకుల విద్యార్థిని



కాజీపేట అర్బన్: హనుమకొండ హంటర్‌రోడ్డులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థిని సౌజన్య.. బెంగుళూరులోని అజీమ్ ప్రేమ్‌జీ యూనివర్సిటీలో ఎంఏ కోర్సు చదివేందుకు ఎంపికైనట్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భద్రకాళి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ డిగ్రీ కళాశాలలో బీఏ పూర్తి చేసిన సౌజన్య.. ఎంఏ కోర్సుకు అజీమ్ ప్రేమ్‌జీ యూనివర్సిటీకి ఎంపికకావడం అభినందనీయమని పేర్కొన్నారు.

బీఆర్ఎస్ 35వ డివిజన్ అధ్యక్షుడిగా కానుగంటి స్వామి



కాశిబుగ్గ: బీఆర్ఎస్ 35వ డివిజన్ అధ్యక్షుడిగా శివనగర్‌కు చెందిన కానుగంటి స్వామిని నియమించినట్లు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాగా, తన నియామకానికి సహకరించిన నాయకులకు స్వామి కృతజ్ఞతలు తెలిపారు.

వరంగల్ కలెక్టరేట్‌లో జెండా ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీవత్స



హసన్‌పర్తి: జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అరూరి రమేష్



బల్దియా కార్యాలయంలో మేయర్ గుండు సుధారాణి, తదితరులు



ఘనంగా అవతరణ దినోత్సవం

తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని నగర వ్యాప్తంగా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. రాష్ట్రం వచ్చి తొమ్మిదేళ్లు పూర్తయిన సందర్భంగా దశాబ్ది ఉత్సవాలను ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజా సంఘాల నాయకులు శుక్రవారం నిర్వహించారు. ఈమేరకు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. రాష్ట్ర సాధనలో అసువులు బాసిన అమరుల త్యాగాలను గుర్తుచేసుకున్నారు. కాగా, 21రోజుల పాటు వేడుకలు జరగనున్నాయి.

\- సాక్షి నెట్‌వర్క్



కుడా కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న కుడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్



జిల్లా కోర్టు ఆవరణలో జెండా ఎగురవేస్తున్న హనుమకొండ ప్రధాన న్యాయమూర్తి కృష్ణమూర్తి



డీఐజీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన డీఐజీ సైదిరెడ్డి



వడ్డెపల్లిలోని ప్రభుత్వ పింగిళి మహిళా డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు



ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ప్రిన్సిపాల్ బన్న అయిలయ్య



కాశిబుగ్గ జంక్షన్‌లో సోనియాగాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



మడికొండ: ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



వరంగల్ చింతల్‌లో జెండా ఎగురవేస్తున్న డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్



బీజేపీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న అధ్యక్షురాలు రావు పద్మ



సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న జంగా రాఘవరెడ్డి, కాంగ్రెస్ నాయకులు



దేశాయిపేట: జయశంకర్ సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సీకేఎం కళాశాల సిబ్బంది

నేడు రైతు దినోత్సవ వేడుకలు



రైతు వేదిక భవనంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నరేందర్, నాయకులు

ఖిలా వరంగల్: తెలంగాణ రాష్ట్ర అవతరణ, దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఖిలా వరంగల్ తూర్పు కోట పరిసరాల్లోని రైతు వేదిక భవనంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ నేతృత్వంలో రైతు దినోత్సవ వేడుకలను శనివారం నిర్వహించనున్నారు. ఈక్రమంలో రైతు వేదిక భవనాన్ని స్థానిక కార్పొరేటర్లు బైరబోయిన ఉమ, సువర్ణ, వ్యవసాయాధికారి విజ్ఞాన్, మండల సొసైటీ చైర్మన్ కేడల జనార్దన్, అధికారులతో కలిసి ఎమ్మెల్యే నరేందర్ శుక్రవారం సందర్శించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ ముస్క శ్రీనివాస్, ఎస్సైలు సుమన్, ఏఈఓ చంద్రక్రాంత్, బీఆర్ఎస్ నేతలు బైరబోయిన దామోదర్, సురేష్, అర్షం రాంబాబు, కర్ణాకర్ పాల్గొన్నారు.

నేడు మార్కెట్‌లో దశాబ్ది ఉత్సవాలు

వరంగల్: తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 3వ తేదీన వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లో రైతు దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు చైర్‌పర్సన్ దిడ్డి భాగ్యలక్ష్మి తెలిపారు. మార్కెట్ కమిటీ కార్యాలయం ఎదుట శుక్రవారం జాతీయ పతకాన్ని ఆవిష్కరించి ఆమె మాట్లాడారు.

5వ తేదీ వరకు అభ్యంతరాల స్వీకరణ

కాశోజీ సెంటర్: డీహెచ్ఈడబ్ల్యూ కింద స్వీకరించిన దరఖాస్తులను స్రూటినీ చేసి అర్హులైన అభ్యర్థుల జాబితాను సిద్ధం చేసి జిల్లా సంక్షేమాధికారి కార్యాలయంలో నోటీస్ బోర్డులో ఉంచినట్లు జిల్లా సంక్షేమాధికారి ఎం.సబిత తెలిపారు. అభ్యర్థులెవరైనా అభ్యంతరాలుంటే ఈనెల 5తేదీ సాయంత్రం 5 గంటల వరకు అభ్యర్థులు కార్యాలయంలో సమర్పించాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సేవాభావాన్ని పెంపొందించుకోవాలి

హన్మకొండ అర్బన్: ప్రతిఒక్కరూ సేవాభావాన్ని పెంపొందించుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు సూచించారు. నగరంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు శుక్రవారం హాజరై జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రార్థించే పెదాల కన్నా సేవ చేసే చేతులు మిన్న అనే మదర్ థెరిస్సా బాటలో మల్లికాంబ మనోవికాస కేంద్రం నిర్వాహకులు ఎంతోమంది దివ్యాంగులను చేరదీసి వారి ఆలనపాలన చూస్తున్నారని అభినందించారు. మనోవికాస కేంద్రానికి కావాల్సిన నిధులు సమకూర్చడానికి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. తక్షణ సాయంగా రూ.50 వేలు అందిస్తానన్నారు. కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ రెంటాల కేశవరెడ్డి, జాయింట్ సెక్రటరీ పద్మ, కార్యవర్గ సభ్యులు సదానందం, కళ్యాణ్, మల్లికాంబ కేంద్ర నిర్వాహకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



చిన్నారులతో నాగుర్ల వెంకటేశ్వర్లు, తదితరులు

ప్రజా సమస్యలపై బీజేపీ పోరాటం



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

ఖిలా వరంగల్: ప్రజల పక్షాన నిలవడమే కాకుండా ప్రజా సమస్యలపై బీజేపీ నిరంతరం పోరాడుతుందని బీజేపీ తూర్పు నియోజకవర్గ నేత కుసుమ సతీష్, జిల్లా ఉపాధ్యక్షుడు కనుకుంట్ల రంజిత్ అన్నారు. వరంగల్ 34వ డివిజన్ శివనగర్‌లో ఏర్పాటు చేసిన బీజేపీ తూర్పు కార్యాలయాన్ని బీజేపీ నేతలు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, సుముద్రాల రమేష్‌లతో కలిసి వారు శుక్రవారం ప్రారంభించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి సతీష్, రంజిత్ మాట్లాడారు. బీజేపీ కార్యకర్తలకు అందుబాటులో ఉండేందుకే కార్యాలయాన్ని శివనగర్‌లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బాకం హరిశంకర్, వన్నాల వెంకటరమణ, పరమేశ్వర్, బైరి శ్యామ్, మురళీకృష్ణ, మాదాసు రాజు, వెంకటేష్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కందిమల్ల మహేష్, వెంకటేశ్వర్లు, రాంబాబు, సుజాత, సరస్వతి, దీన్‌దయాల్, చింతం రాజు, కోట సతీష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మల్లన్నకు ప్రత్యేక అలంకరణ



ప్రత్యేక అలంకరణలో మల్లికార్జునుడు

కాజీపేట: కాజీపేట భ్రమరాంబిక మల్లికార్జునస్వామి దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక అలంకరణ పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి ఐనవోలు ప్రవీణ్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో మహాశివుడికి అభిషేకాలు, అర్చనలు జరిపించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని భ్రమరాంబిక మల్లికార్జున స్వాములకు ఆలయ పాలక మండలి సభ్యులు నూతన వస్త్రాలు అందించారు. స్వామికి బంగారు కవచం తొడిగి పూలతో అభిషేకం చేశారు. ఆదిదేవుడికి అర్చకులు రేపాక శ్రీనివాస్‌శర్మ, పట్టణానికి చెందిన ప్రముఖులు, శివశక్తి యూత్ అసోసియేషన్ సభ్యులు పూజలు చేశారు.

డీసీపీ.. ప్రొటోకాల్ వర్తించదా..?

ప్రశ్నించిన ఎమ్మెల్యే నరేందర్

ఖిలా వరంగల్: తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవం, శతాబ్ది ఉత్సవాల సందర్భంగా శుక్రవారం ఖిలా వరంగల్ పడమరకోట జంక్షన్‌లోని అమర వీరుల స్థూపానికి అందరికన్న ముందుగా వరంగల్ ఈస్ట్‌జోన్ డీసీపీ కరుణాకర్, అడిషనల్ డీసీపీ సంజీవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. డీసీపీ తిరిగి వెళ్తున్న క్రమంలో అక్కడి చేరిన ఎమ్మెల్యే నరేందర్ డీసీపీకి ప్రొటోకాల్ వర్తించదా.. అంటూ ప్రశ్నించారు. దీంతో డీసీపీ స్పందించి వేడుకలు ఆలస్యం అవుతాయనే ఉద్దేశంతోనే తాను ముందుగా స్థూపానికి నివాళులర్పించా అని బదులిచ్చారు. దాంతో ఎమ్మెల్యే నవ్వుతూ ఇట్స్ ఒకేసార్ అంటూ వెళ్లారు.

వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న రాజు

హన్మకొండ అర్బన్: వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని వికలాంగుల నిరుద్యోగుల అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బొట్ల సురేష్, వక్కల్ల రాజు డిమాండ్ చేశారు. నగరంలోని వడ్డెపల్లిలోని వికలాంగుల సంక్షేమ హాస్టల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సంఘం సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో శారీరక వికలాంగులకు ఉన్న 56వ రోస్టర్ పాయింట్‌ను 10లోపు ఉండే విధంగా సవరించాలని, ఆసరా పింఛన్‌ను రూ.6,016కు పెంచాలని, వికలాంగుల బ్యాక్ లాగ్ ఉద్యోగాలకు తక్షణమే భర్తీ చేయాలని సూచించారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఈనెల 4న చేపట్టనున్న హలో వికలాంగ్.. చలో కలెక్టరేట్ ధర్నాలో ఉమ్మడి జిల్లాలోని వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు డి.శంకర్‌నాయక్, కోశాధికారి గణేష్, జాయింట్ సెక్రటరీలు శ్యామ్ ప్రసాద్, చందు, మల్లేష్, ప్రశాంత్, రమాదేవి, సభ్యులు విజేందర్‌రెడ్డి, యాకూబ్, రాము, తదితరులు పాల్గొన్నారు.

భూపతికి గుర్తింపు దక్కకపోవడం విచారకరం



మాట్లాడుతున్న బొమ్మినేని రవీందర్‌రెడ్డి

వరంగల్: ప్రత్యేక తెలంగాణ ఉద్యమం కోసం అహర్నిశలు శ్రమించి తెలంగాణ గాంధీగా గుర్తింపు పొందిన దివంగత భూపతి కృష్ణమూర్తికి ప్రత్యేక రాష్ట్రంలో సరైన గుర్తింపు దక్కకపోవడం విచారకరమని చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. చాంబర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని జాతీయ జెండాను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చాంబర్‌లో జరిగిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ భూపతి కృష్ణమూర్తిని విస్మరించడం బాధాకరమన్నారు. సమావేశంలో చాంబర్ ఉపాధ్యక్షులు మొగిలి చంద్రమౌళి, సంయుక్త కార్యదర్శి సాగర్ల శ్రీనివాస్, కోశాధికారి అల్లె సంపత్, చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు కటకం పెంటయ్య, మాజీ కార్యదర్శి గోరంటల యాదగిరి, ఉపాధ్యక్షుడు దుగ్యాల గోపాలరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, పిన్నింటి వెంకట్రావు, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాధికారమే లక్ష్యంగా ఉద్యమించాలి

హన్మకొండ: రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీ కులస్తులు ఉద్యమించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్ సూచించారు. హనుమకొండ ఎన్జీవోస్‌కాలనీలో సంఘం రాష్ట్ర, జిల్లా ముఖ్య నాయకుల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రంలోని బీసీలను రాజకీయంగా ఐక్యం చేయడానికి, ఓటు చైతన్యం తీసుకురావడానికి 'ఓ బీసీ మేలుకో.. నీ రాజ్యం ఏలుకో' అనే నినాదంతో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో బీసీల రాజకీయ పోరుబాట చేపట్టనున్నట్లు వివరించారు. 119 నియోజక వర్గాల్లో ఇన్‌చార్జ్‌లను నియమించి నెల రోజుల పాటు గ్రామగ్రామానికి వెళ్లి బీసీలను ఏకం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాడి మల్లయ్య యాదవ్, నాయకులు తాల్ల సంపత్, బచ్చు ఆనందం, కాసగాని అశోక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రవికృష్ణ గౌడ్

రైతులకు రాయితీలు

వరంగల్: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవం సందర్భంగా ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ఆవరణలో మన అగ్రిటెక్ ఆధ్వర్యంలో స్మార్ట్ అగ్రికల్చర్ మెగా ఎక్స్‌పోను శనివారం నిర్వహించనున్నట్లు సంస్థ ఎండి పాశికంటి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా రైతులను సన్మానించి వారికి కావాల్సిన పరికరాలను ప్రత్యేక రాయితీలో అందించనున్నట్లు వివరించారు. అంతేకాకుండా రైతుల ద్వారా లక్కీ డ్రాప్ స్లిప్స్ వేయించి విజేతలకు పరికరాలను బహుమతిగా అందించనున్నట్లు తెలిపారు. సీడింగ్ నుంచి హార్వెస్టింగ్ వరకు నూతన విధానాల పరికరాలను మన అగ్రిటెక్ ఎక్స్‌పో నేతృత్వంలో ప్రదర్శించి అవగాహన కల్పిస్తూ తక్కువ ధరలకు రైతులకు అందిస్తున్నట్లు రమేష్ తెలిపారు.

నియామకాలకు దరఖాస్తుల ఆహ్వానం

కాశోజీ సెంటర్: వరంగల్ జిల్లాలో చైల్డ్ హెల్ప్‌లైన్‌లో ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్, కౌన్సిలర్, చైల్డ్ హెల్ప్‌లైన్ సూపర్‌వైజర్లు, కేస్ వర్కర్లుగా పనిచేసేందుకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వరంగల్ జిల్లా సంక్షేమాధికారి ఎం.శారద ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు జూలై 1, 2023 నాటికి 21 నుంచి 35 ఏళ్ల మధ్య వయస్సు ఉండాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఐదేళ్ల సడలింపు ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 13లోపు పబ్లిక్ గార్డెన్ ఎదురుగా, టీటీడీ కల్యాణ మండపం పక్కన ఉన్న జిల్లా సంక్షేమాధికారి కార్యాలయంలో అన్ని ధ్రువపత్రాలను గెజిటెడ్ ఆఫీసర్‌తో అటెస్టెడ్ చేయించి సమర్పించాలని సూచించారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

హసన్‌పర్తి: అనారోగ్య సమస్యలతో మరణించిన సీతంపేటకు చెందిన మేకల లింగారెడ్డి మృతదేహాన్ని ఎమ్మెల్యే అరూరి రమేష్ శుక్రవారం సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతుడి కుమారుడు బీఆర్ఎస్ హసన్‌పర్తి మండలం యూత్ అధ్యక్షుడు మేకల భగవాన్‌రెడ్డిని పరామర్శించారు. అలాగే, ఇటీవల మృతి చెందిన మల్లారెడ్డిపల్లికి చెందిన తొగరు సదానందం, కేతపాక దుర్గయ్య, ఉప్పలయ్య, పాలకుర్తి మొగిలి, సాయిరాం, సిద్ధాపురం గ్రామానికి చెందిన దేవరాజ్, ముస్కు పెంటు కుటుంబాలను ఎమ్మెల్యే ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ కేతపాక సునీత, జెడ్పీటీసీ సునీత, వైస్ ఎంపీపీ రత్నాకర్ రెడ్డి, సర్పంచ్‌లు శరత్, శ్రీనివాస్‌రెడ్డి, ధనలక్ష్మి, ఎంపీటీసీ రజిత, పీఏసీఎస్ చైర్మన్ జక్కు రమేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రజనీకుమార్ ఉన్నారు.

అమరుల స్వప్నాలను సాకారం చేయాలి



నివాళులర్పిస్తున్న కవులు, రచయితలు

హన్మకొండ కల్చరల్: త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగిందని, ఈక్రమంలో అమరుల స్వప్నాలను సాకారం చేయాల్సి బాధ్యత ప్రతీఒక్కరిపై ఉందని తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు పొట్లపల్లి శ్రీనివాసరావు సూచించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా హనుమకొండ కలెక్టర్ బంగ్లా ఎదుట ఉన్న అమరవీరుల కీర్తిస్థూపం వద్ద కవులు, రచయితలు, కళాకారులు కొవ్వొత్తులు వెలిగించి అమరులకు శుక్రవారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెరసం ప్రధాన కార్యదర్శి బిల్ల మహేందర్ మాట్లాడుతూ కవులు, రచయితలు అక్షరరూపంగా తన కలాలకు పదును పెట్టాలని తెలంగాణ ఉన్నతి ప్రజలకు తెలియజేయాలని అన్నారు. కార్యక్రమంలో సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్, కవులు అస్నాల శ్రీనివాస్, రాంబ్రహ్మాచారి, శ్రీమన్నారాయణ, ప్రవీణ్‌కుమార్, సామల శశిధర్‌రెడ్డి, అంజలి, కార్తీకరాజు తదితరులు పాల్గొన్నారు.

బాల్యంలోనే లక్ష్యాలను నిర్దేశించుకోవాలి



సాయిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

హన్మకొండ అర్బన్: బాల్యంలోనే విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకొని చదివితే విజయం సొంతమవుతుందని సివిల్స్ ర్యాంకర్ సాయిరిత్విక్ అన్నారు. నగరంలోని శ్రీనివాస్ గురుకుల పాఠశాలలో శుక్రవారం జరిగిన తెలంగాణ దశాబ్ది వేడుకలకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. తాను చదివిన పాఠశాలలో తాను ముఖ్యఅతిథిగా హాజరుకావడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం చిదురాల సోమరత్నం, యుగంధర్, వినయ్, ఉదయ్, విజయ్, అనిల్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.